మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# అంతా రామమయం..!



**ప్రతి ఇంటిపై జెండాలు**
**ప్రతి గడపకు రాములోరి అక్షింతలు**
**గ్రామాల్లో ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా లైవ్**
**ప్రతి ఆలయం, ప్రతి ఇల్లు శుద్ధి**
**నేడు ఇండ్లలో వెలగనున్న రామజ్యోతులు**
**ఎక్కడ చూసినా అయోధ్య రామాలయం సంభాషణలే**

**మహబూబ్‌నగర్‌బ్యూరో,జనవరి21 ప్రభాతవార్త:** అంతాయ రామమయం ఈ జగమంతా రామమయం అన్నపాట ప్రతినోట ప్రతి పల్లెనా వినిపిస్తున్నది. ఎక్కడ చూసినా రామనామ స్మరణ మారుమోగు తుంది. అంతట అయోధ్య రామాలయం నిర్మాణం, బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ ముచ్చట్లే వినిపిస్తున్నాయి. నేడు అయోధ్యలో అత్యంత ప్రతి ష్ఠాత్మంగా ప్రాణప్రతిష్ఠ పొందుతున్న బాలరాముడికి జనమంతా జేజేలు పలుకుతున్నారు. అయోధ్య రాముడు అందరి దేవుడు కావడంతో ప్రతి ఒక్కరూ పండుగలా ఈ కార్యక్రమాన్ని జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఊర్లల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటిపై ప్రతి స్తంభానికి రాములవారి జెండాలను ఏర్పాటు చేశారు. అయోధ్య నుండి బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని లైవ్‌లో వీక్షించేందుకు గాను ఎక్కడికక్కడ భారీ ఎత్తున స్క్రీన్లను ఏర్పాటుచేసుకుంటున్నారు. అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠాపన అద్భుతం అద్భుతం.. 2000క్వింటాళ్ల పూలతో అలంకరణ చేసి, సరయు గాట్‌పై దేశంలోనే 1000 అద్భుతంగా లైటింగ్ ఏర్పాటు చేయనంత అతి భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లలో ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు 55 దేశాల నుండి వివిధ ప్రముఖులు రావడం విశేషం.

**పూర్తయిన ఆలయాల శుద్ధి..** ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి ఊరిలోని ఆలయాలను శుద్ధి చేసే కార్యక్రమాలకు బిజెపి శ్రేణులు శ్రీకారం చుట్టారు. గతవారం రోజులుగా నిరంతరంగా ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహిస్తూ వచ్చారు. బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ తదితర ముఖ్య నేతలు ఆయా మండలాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో ఆలయశుద్ధి కార్యక్రమాల్లో పాల్గొని శుభ్రం చేశారు.

**నేడు వెలగనున్న రామజ్యోతులు..** సోమవారం అయోధ్యలో రాములవారి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రాంమందిరంలో సాయంత్రం భజన కార్యక్రమం అనంతరం పల్లకిసేవ నిర్వహించనున్నారు. సోమవారం జరిగే అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షించేందుకు తెలంగాణ చౌరస్తాలో భారీ ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేయనున్నారు. ప్రాణప్రతిష్ఠ సందర్భంగా నేడు ప్రతి ఇల్లు శుద్ధి చేసుకుని ఇంట్లో 5 రామజ్యోతులు వెలిగించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# ఆధ్యాత్మిక సంపద మనిషికి అవసరం..

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 21 ప్రభాతవార్త :** ఆధ్యాత్మక సంపద మనిషికి అవసరం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బండ్లగేరిలోని శ్రీశ్రీశ్రీ రామాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడారు. అంతకుముందు దేవాలయ అర్చకులు సతీష్‌కుమార్ ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయదర్శనాలు మానసిక ప్రశాంతతో పాటు మానవశక్తిని పెంపొందిస్తాయని అ న్నారు. కార్యక్రమంలో సుభాష్, చిన్న, రఘు, శ్రీను, భాను, పటేల్ చందర్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా..!

**త్వరలో రెండు డిగ్రీ కళాశాలల ఏర్పాటు**
**పాలమూరు సరస్వతి పుత్రుల నిలయం**
**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**
**వాసవి ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో**
**విద్యార్థులకు వడ్డీ రహిత రుణాలు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి



విద్యార్థులకు రుణాలు అందజేసిన ట్రస్టు సభ్యులతో ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 21 ప్రభాతవార్త :** పాలమూరు సరస్వతి పుత్రుల నిలయం అని మనకు ఉన్న ఏకైక ఆస్తి చదువుల తల్లి సరస్వతి మాత్రమే అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శ్రీ వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా రైస్‌మిల్లు అసోసియేషన్ భవనంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహబూబ్‌నగర్‌కు ఉన్న వనరులు చాలా తక్కువ అని, మనజిల్లాకు పేరు ప్రఖ్యాతులు తెచ్చింది కూడా ఉన్నత చదువులు చదివిన వారే అని ఆయన చెప్పారు. అలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని ఆర్యవైశ్యులు పేద విద్యార్థులకు అండగా నిలిచి వారి చదువుకు తోడ్పాటు అందించేందుకు వడ్డీలేని రుణాలను అందించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులను అభినందించారు. సమాజం ఏం చేసిందని అడగకుండా సమాజ శ్రేయస్సుకు పాటుపడుతూ ఆదర్శవంతంగా వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్టు నిలవడం ఆనందదాయకం అని అన్నారు. నా ఆశయం మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చడమే అని ఆయన స్పష్టం చేశారు. మంచి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు, ఇంకా అవసరమైన రెండు డిగ్రీ కళాశాలలను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని నా సంకల్పం అని ఆయన చెప్పారు. మానవ సేవే మాధవ సేవ అని, విద్యా దానాన్ని మించిన పుణ్యకార్యం ఏది లేదని, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తే వారు వారి కాళ్లపై నిలబడి సమాజ నిర్మాణంలో తమవంతు పాత్రను పోషిస్తారని ఆయన తెలిపారు. వడ్డీలేని రుణాలు పొందుతున్న విద్యార్థులు ఆర్థిక సహాయం అందిస్తున్న ట్రస్టు సభ్యుల ఉద్దేశం గ్రహించి, భవిష్యత్తులో ఉన్న శిఖరాలను అధిరోహించి అందరికి పేరు తేవాలని ఆయన సూచించారు. అంతే కాకుండా చేసిన మేలు మరువరాదని ఆయన చెప్పారు. అనంతరం 30 మంది పేద విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేను శ్రీ వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మురళి, పుల్లా కృష్ణయ్య, కలకొండ సూర్యనారాయణ, కొండ చక్రధర్‌గుప్తా, బాలాజీ రాంమోహన్, గుండా వెంకటేష్, జున్ను రమేష్, కండె కుమారస్వామి, మిర్యాల వేణుగోపాల్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి కలిగి ఉండాలి...

**- జిల్లా వైభవ్ గైక్వాడ్ రఘునాథ్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 21 ప్రభాతవార్త:** ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను పురస్కరించుకొని ఆదివారం జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అదనపు అధికారి కోట్ల తిరుపతయ్యల ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో పోలీసులు, జర్నలిస్టులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి కలిగి ఉండాలన్నారు. ఇలాంటి స్నేహపూరిత పోటీలు మరింత జరిగితే ఐకమత్యంగా ఉండవచ్చునని తెలిపారు. క్రీడల వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ పోటీల్లో జిల్లా పోలీస్‌జట్టుకు కెప్టెన్‌గా ఎస్పీ వైభవ్ గైక్వా డ్ రఘునాథ్ వహించగా, మీడియా జట్టుకు సీనియర్ జర్నలిస్టు ముచ్చర్ల దినకర్ కెప్టెన్‌గా వ్యవహరించారు. తొలుత టాస్ గెలిచిన పోలీస్ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 12 నిర్ణీత ఓటర్లలో 6 వికేట్ల నష్టానికి 152 పరుగులు చేయగా, అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మీడియా జట్టు ఐదు వికేట్ల నష్టానికి 99 పరుగులు పూర్తి చేయడంతో మ్యాచ్ ముగిసే సరికి జిల్లా పోలీస్ జట్టు 53 పరుగుల తేడాతో విజయం సాధించింది. మీడియా జట్టులో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అచ్చంపేటకు చెందిన భరత్‌రెడ్డికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందించారు. అనంతరం రన్నరపు జట్టుగా నిలిచిన మీడియా జట్టు బృందానికి రన్నరప్ కప్పును ఎంపీ అందించారు. కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు డీఎస్పీ మోహన్‌కుమార్, అమ్రాబాద్ సీఐ ఆదిరెడ్డి, ఎస్ఐ మహేందర్, ఆర్ఎస్ఐ గౌస్, శివ, పాత్రికేయులు తదితరులు ఉన్నారు.



ట్రోఫితో జిల్లా ఎస్పీ, పోలీస్ బృందం, మీడియా మిత్రులు

# కబ్జాకు గురవుతున్న చాకిరేవు.. స్పందించని అధికారి..!

**రెవెన్యూ అధికారులు చాకిరేవును కబ్జా కాకుండా చూడాలని గ్రామస్తుల ఆవేదన**

**లింగాల,జనవరి 21 ప్రభాతవార్త :** ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి. ఫలితంగా ఎకరాలకు ఎకరాల ప్రభుత్వ భూములు కనుమరుగవుతున్నాయి. పేదలకు ఒకసెంటు స్థలం ఇచ్చేందుకు సవాలక్ష నిబంధనలు ఎదురవుతాయి. మరి ఎకరాలకు ఎకరాలు ప్రభుత్వ, పోరంబోకు భూములు ఆక్రమణలకు గురవుతున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు నోరు మెదపడం లేదు. భూముల కబ్జా రెవెన్యూ అధికారులకు తెలిసినప్పటికి పట్టించు కోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. లింగాల మండలం కొత్తకుంటపల్లి గ్రామ శివారులో గతంలోనే ఒక ఎకరం వరకు చాకిరేవు, కాల్ వెట్‌సహా నిర్మించబడింది. అక్కడ కొన్ని ఏండ్ల నుండి చాకలి వాళ్లుబట్టలు తీసుకెళ్లి ఉతికి జీవనం సాగిస్తున్నారు. అక్కడ వర్షాకాలంలో వానలు వచ్చినప్పుడు చాకిరేవు పొంగిపొర్లింది. పశువులు దాహం తీర్చుకోవడానికి చాలా ఉపయోగపడుతుంది. అలాంటి చాకిరేవు నేడు కబ్జాకు గురవుతుంది. చాకిరేవులో ధోబీఘాట్లు నిర్మించి బోరు వేయాలని ఆలోచనతో సర్పంచ్, గ్రామస్తులందరం మాట్లాడడం జరిగింది. వర్షాలు కురిస్తే చాకిరేవు నిండా నిండిపోతుంది. అంతే కాకుండా పైన చింతల చెరువు పూర్తిగా నిండితే చాకిరేవు ఎండిపోకుండా ఉంటుంది. చాకిరేవు పక్కన ఉన్న గట్టు మాధవస్వామి పొలానికి కొంతదూరం ఉండడంతో మాధవస్వామి చాకిరేవును పూర్తిగా చదును చేసి, తనబోరు ద్వారా అందులోకి నీళ్ళు వదిలి వరి నాటేందుకు సన్నద్ధమవుతున్నాడు. రాను రాను ఇదే విధంగా వదిలేస్తే కబ్జాకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని చాకిరేవును కబ్జాకు గురి కాకుండా చూడాలని కోరారు. చాకిరేవు కబ్జా చేస్తున్న విషయంపై తహసిల్దార్ చరవాణి ద్వారా ఆమె కోరగా ఆమె స్పందించలేదు.



కొత్తకుంటపల్లిలో ఆక్రమణకు గురవుతున్న చాకిరేవు



గతంలో కల్‌వేట్‌తో నిర్మించిన చాకిరేవు

# పంచాయతీ ఎన్నికల సమరం వాయిదేనా..!

**ఫిబ్రవరి 1న ముగియనున్న సర్పంచ్‌లు**
**ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు పదవులు**
**సర్పంచ్‌ల పదవి కాలం 6 నెలల**
**పొడిగింపా లేక ప్రత్యేక అధికారుల పాలనా**
**జోగులాంబ గద్వాల జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు**
**6 నెలల పదవికాలాన్ని పొడిగించాలని ప్రభుత్వానికి**
**సర్పంచ్‌ల సంఘం అసోసియేషన్ విజ్ఞప్తి**
**ప్రభుత్వ ఆదేశాల కోసం**
**ఎదురుచూస్తున్న పంచాయతీరాజ్ శాఖ అధికారులు**




మండల పరిధిలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎర్రవల్లి గ్రామ పంచాయతీ భవనం

**ఇటిక్యాల,జనవరి 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్ల పదవికాలం ఫిబ్రవరి 1వ తేదీతో అనగా మరో 100 రోజులలో ముగియనుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి పంచాయతీల వరకు సకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటివరకు పూర్తిగా స్పష్టత ఇవ్వకపోవడంతో పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ప్రభుత్వ సర్పంచ్‌ల ఎన్నికలను నిర్వహించాలనుకుంటే ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడాల్సి ఉండేది. కాని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించకపోవడంతో మరో 6 నెలల వరకు వాయిదా పడే అవకాశం ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. మరో 10 రోజుల్లో సర్పంచ్‌ల పదవికాలం ముగుస్తుండడంతో ప్రభుత్వం ఎన్నికల రంగంలోకి వెళ్లలేని పరిస్థితులు కనిపిస్తుండడంతో గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌ల స్థానంలో మండలస్థాయి, వ్యవసాయ అధికారులకు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు అప్పజెప్పే అవకాశం ఉండనున్నట్లు మండల పంచాయతీరాజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. అందుకు అనుగుణంగానే ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు జాబితాను కూడా ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం. మరోవైపు పంచాయతీ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు ఖరారు కావలసి ఉండగా దీనిపై బిసి కమిషన్ నివేదిక ఇవ్వాల్సి ఉంది. ఈ అంశంపై ప్రభుత్వం ఇంకా దృష్టిసారించలేదు. అయితే సర్పంచ్‌ల పదవి కాలాన్ని మరో 6 నెలలపాటు పొడిగించాలని ఇప్పటికే సర్పంచ్‌ల సంఘం అసోసియేషన్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. మరోవైపు 2019 సంవత్సరం ఫిబ్రవరి నెలలో సర్పంచ్‌లుగా పదవిలోకి వచ్చామని 2020వ సంవత్సరం నుండి కరోనా మహమ్మారి వల్ల గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయామని ప్రభుత్వం నుండి నిధులు కూడా అంతంత మాత్రంగానే మంజూరయ్యాయని ఇప్పటికే అప్పులుతెచ్చి చేసిన పనులకు లక్షల రూపాయలు పెండింగ్ బిల్లులు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం మా పదవికాలాన్ని మరో 6 నెలలపాటు పొడిగించాలని లేదంటే పర్సన్ ఇంఛార్జిగా ఉంచాలని సర్పంచ్‌లు వాపోతున్నారు. సర్పంచ్‌ల సంఘం అసోసియేషన్ ప్రభుత్వానికి ఇచ్చిన విన్నపంతో ప్రభుత్వం సర్పంచ్‌ల పదవికాలాన్ని పొడిగించాలా...లేదంటే ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించాలా అనేది రాష్ట్ర ప్రభుత్వం 5 రోజుల్లోగా స్పష్టత ఇచ్చే అవకాశం కనిపిస్తుంది. మరోవైపు లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ నెలలో జరిగే అవకాశం ఉండడంతో ఫిబ్రవరి 3వ వారంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం కూడా లేకపోలేదు. ఈ నేపథ్యంలోనే సర్పంచ్‌లకు ఎన్నికలు జరిపే అవకాశం ఎక్కడ కూడా కనపించడం లేదు. 6 నెలల పాటు వాయిదా వేసే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరో విశేషమేమంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో మెజార్టీ సర్పంచ్‌లు, టిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఎన్నికలకు వాయిదా వేసి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించే అవకాశం ఉంటుందని సర్పంచ్‌లు ఆలోచనలో పడ్డారు. కాని తెలంగాణ రాష్ట్రంలో 12 వేల 769 గ్రామ పంచాయతీలకు 2019 సంవత్సరంలో 3 విడతలుగా జనవరి నెల 21,25,30 తేదీలలో ఎన్నికలు నిర్వహించారు. దీంతో ఫిబ్రవరి 1 నుండి రాష్ట్రంలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌ల పదవికాలం ముగియనుండడంతో లోక్‌సభ ఎన్నికల అనంతరం జులై, ఆగస్టు నెలలో సర్పంచ్, వార్డు మెంబర్లు, జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికలను కూడా ఒకేసారి నిర్వహించే అవకాశాలు ప్రభుత్వం ఆ దిశగానే ఏర్పాట్లు చేయనుందా అనేది ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు. సర్పంచ్‌లకు ఎన్నికలు జరపడమా లేదా ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పజెప్పడమా అనేది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాతే పంచాయతీ ఎన్నికలపై స్పష్టత రానుంది.

# స్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**ఇనాం సర్వీస్‌దారులకు ప్రభుత్వ సబ్సిడీలు అందడం లేదు కలెక్టర్ దృష్టికి ఆలయ అర్చకులు**

**ఇటిక్యాల,జనవరి 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుకుని ఆదివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ఆలయాన్ని దర్శించుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా అర్చకులు అందించిన వేద ఆశీర్వచనాన్ని తీసుకున్నారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో కలెక్టర్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకోగా ఆలయానికి చెందిన సర్వీసు ఇనామ్ దారులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సబ్సిడిలు వారికి అందడం లేదని తెలంగాణ రాష్టం వచ్చిన తర్వాత సర్వీస్ ఇనాందారులకు మరింత అన్యాయం జరుగుతుందని కలెక్టర్ దృష్టికి ఆలయ బ్రహ్మకర్త జయహింస తీసుకొచ్చారు. దీంతో స్పందించిన కలెక్టర్ పూర్తి సమాచారం సేకరించి న్యాయం చేసే విధంగా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ నరెందర్, సీనియర్ అసిస్టెంట్ అజిత్, గ్రామ నాయకులు సోమిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.



వెంకటేశ్వరస్వామి ఆలయ సన్నిధిలో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

# రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా మల్లురవి నియామకం హర్షణీయం..

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి (కెఎస్ఆర్)**

**బాలానగర్,జనవరి 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లురవిని నియమించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి (కెఎస్ఆర్) పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులను నియమించిందని, ఈ మేరకు ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. వేం నరెందర్ రెడ్డి సీఎం వ్యవహారాలు, హర్కర వేణుగోపాల్ ప్రోటోకాల్, పబ్లిక్ రిలేషన్ వ్యవహారాలు, షబ్బీర్ అలీ, ఎస్సీ, ఎస్టీ,ఓబిసి, మైనార్టీ శాఖ, మల్లురవి ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరిస్తారని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ఇది మంచి శుభవార్త అని తెలిపారు. కష్టపడ్డ వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మల్లురవి

# మీ సేవ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి..

**వనపర్తి ప్రతినిధి,జనవరి 21,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సులభంగా,వేగంగా ఆన్లైన్ సేవలు అందించడానికి ప్రారంభించిన మీసేవ కేంద్రాలు నేడు పలు సమస్యలతో కనీసం షాపుల కిరాయి,విద్యుత్ బిల్లులు చెల్లించుకోలేక కొట్టుమిట్టాడుతున్నాయని మీసేవ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించి,ప్రభుత్వం ఆదుకోవాలని లేదంటే,ప్రతినెల 15 వేల బృతి చెల్లించాలని వనపర్తి జిల్లా మీసేవ యూనియన్ అధ్యక్షులు పోతులపల్లి శివకుమార్,అధ్యక్షులు బుచ్చయ్య,ప్రధాన కార్యదర్శి ప్రభకర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం వనపర్తిలో జిల్లాలోని వివిధ మండలాల మీసేవ ఆపరేటర్ల సమావేశం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గత 10 ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో వేల సంఖ్యలో మీసేవ కేంద్రాలలో ఉన్న అన్లైన్ సేవలు ఇంటర్నెట్‌లో అందిస్తుండడంతో ప్రతి సామాన్య పౌరుడు మొబైల్,ఇంటర్నెట్ సెంటర్లలో అన్లైన్ సేవలను వినియోగించుకుని లబ్ది పొందుతుండడంతో మీసేవ కేంద్రాలు జిరాక్స్ కేంద్రాలుగా,సందర్శకుల తాకిడి లేకుండా వెల వెల బోతున్నాయని వారు అన్నారు.రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి అన్లైన్ సేవలతో మీ సేవలో ఉన్న ఆర్ఓఆర్,పహాని,ఓటర్ ఐడి డౌన్లోడ్ తదితర పలు సర్వీస్ లను మీసేవ నుండి వేరు చేయడంతో మీసేవ కేంద్రాలు పూర్తి నిర్వీర్యం అయ్యాయని గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన రెవెన్యూ సేవలు అన్నింటిని మళ్లీ తిరిగి పునరుద్దరించి మీసేవ కేంద్రాలకు పూర్వ వైభవం తీసుకురావాలని వారు కోరారు.ఈ సందర్భంగా పలు డిమాండ్లు చేశారు.. మీసేవ కేంద్రం ఉన్న ప్రతి ఒక్కరికి ఆధార్ సర్వీస్ను కల్పించి కార్డులో మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం కల్పించాలని,భూ రిజిస్ట్రేషన్ లను ఇంటర్నెట్లో కల్పించకుండా మీ సేవలకు ఇవ్వాలని,విద్యార్థుల ఫీజు చెల్లింపులను మీ సేవలకు ఇవ్వాలని,ఆరోగ్యశ్రీ కార్డుల ప్రింటు మరియు ఎడిట్ ఆప్షన్ కల్పించాలని,ప్రతి మీ సేవల ను ఇవ్వాలని,విద్యార్థుల ఫీజు చెల్లింపులను మీ సేవలకు ఇవ్వాలని, ఆరోగ్య శ్రీ కార్డుల ప్రింటు మరియు ఎడిట్ ఆప్షన్ కల్పించాలని,ప్రతి మీ సేవ సెంటర్ కు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రతి సంవత్సరం మీసేవ కేంద్రాలకు సంబంధించిన ఏఎంసి పేమెంట్ చార్జీలను రద్దు చేయాలని,గత పది ఏండ్లుగా కమిషన్ చార్జీలను పెంచలేదని వాటిని పెంచాలని,ప్రతి సర్వీస్ పై శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు.గత 10 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కొనసాగిన సర్వీస్ నన్నింటిని కల్పించి మీ సేవలను ఆదు కోవాలని వారు కోరారు.వికలాంగులకు సదరం స్లాట్ బుకింగ్ సేవల ను ఆదుకోవాలని వారు కోరారు.వికలాంగులకు సదరం స్లాట్ బుకిం గ్ సంబంధించిన సర్వీస్ పది నిమిషాలే ఇవ్వడంతో బుకింగ్ లో ప్రజలు నిరాశకు గురవుతున్నారని.దీంతో మీ సేవ సెంటర్ ల పై చెడ్డ అభిప్రాయం ప్రచారం అవుతుందని నిరంతరం స్లాట్ బుకింగ్ జరిగే విధంగా సవరణలు చేపట్టాలని కోరారు.తర్వలోనే జిల్లా స్థాయి నూతన కమిటీ ఎన్నుకొని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మీసేవ కేంద్రాల నిర్వహకులు పెరుమాళ్ళ శ్రీనివాస్,చక్రవర్తి,శేఖర్,బాలరాజు, ఈశ్వర్,యుగంధర్,బాలారాజు,శ్రావణ్ కుమార్,అరుణ్ చందర్,అంజి,గంగన్న తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రంతో మీ సేవా కేంద్ర సభ్యులు

**ధరణి రిజిస్ట్రేషన్ లను మీ సేవ కే ఇవ్వాలి.**
**పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కమిషన్ పెంచాలి.**
**మీ సేవలకు ఉచిత ఇంటర్నెట్,విద్యుత్ సౌకర్యం కల్పించాలి.**
**మీసేవ సర్వీస్ లన్ని ఇంటర్నెట్లో**
**కల్పిచడంతో ఉపాధి కోల్పోతున్న నిర్వాహకులు.**
**కమిషన్ చార్జీలను పెంచి**
**నూతన సర్వీసులపై శిక్షణ అందించాలి.**
**మీసేవల జిల్లా అధ్యక్షులు**
**పోతులపల్లి శివకుమార్ డిమాండ్..**

# ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం...

**ఆలిండియా లెవల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం... -ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**అచ్చంపేట,జనవరి21 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో క్రీడాకారులకు ప్రోత్సాహం లేదని, మినీస్టేడియంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన దుయ్యబట్టారు. మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఆలిండియా లెవల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎంపిక కావడానికి స్టేడియం నిర్మాణం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆలిండియా టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి జట్లు ఆటలో భాగస్వాములై టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలన్నారు. ఎన్టీఆర్ ఫీలిం నిర్మాణానికి కావాల్సినటువంటి అన్ని రకాల సదుపాయాలను సమకూర్చడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎన్టీఆర్ మినీ స్టేడియంను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవడానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టోర్నమెంట్‌లో ఎమ్మెల్యే కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు కపిలవాయి చంద్రమోహన్, వై.శ్రీనివాసులు, కటకం రఘురాం, కౌన్సిలర్లు సుదర్శన్, గౌరీ శంకర్, బాబా వెంకటేష్, సీనియర్ నాయకులు ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## బాధిత కుటుంబాన్ని ఆదుకున్న కాంగ్రెస్ నాయకులు



**ఇటిక్యాల జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోదండపూరం గ్రామానికి చెందిన బోయ శ్రీరాములు రోడ్డు ప్రమాదంలో చనిపోగా ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఏఐసిసి కార్యదర్శి అలంపూరు మాజీ శాసనసభ్యులు, సంపత్‌కుమార్, ఆదేశాల మేరకు రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు మద్దిలేటి, ఎర్రవల్లి ఎంపిటిసి నీలి లక్ష్మి శ్రీనివాసులు, 5 వేల రూపాయలు ఆర్థిక సా యం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసన మండల పార్టీ అధ్యక్షుడు, వెంకటేశ్ యాదవ్, మానవపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ నాయుడు, సర్పంచు, మధునాయుడు, వేముల మాజీ సర్పంచు లక్ష్మన్న, నాగేశ్, నరసింహ, అశోక్, పుల్లారెడ్డి, యువరాజు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాల సందర్శనకు భజనపరులు..

**- సొంతఖర్చులతో పంపించిన బీఆర్ఎస్ అధ్యక్షుడు**



**దేవరకద్ర,జనవరి 21 ప్రభాతవార్త:** దేవరకద్రలోని భజనపరులు ఆదివారం పుణ్యక్షేత్రాల సందర్శనకు బయలుదేరి వెళ్లారు.స్థానిక బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి తన సొంత ఖర్చులతో వారిని భద్రాచలం,విజయవాడ తదితర పుణ్యక్షేత్రాల సందర్శనకు పంపించారు.గత నెలలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ ఈశ్వరవీరప్పయ్య దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేయ డంతో పాటు నగరసంకీర్తన చేసిన దాదాపు 26 మంది భజనపరులు ఈ పుణ్యక్షేత్రాల సందర్శనకు బయలుదేరి వెళ్ళారు.ఈ సందర్భంగా భజనపరులంతా స్థానిక శ్రీ ఈశ్వరవీరప్పయ్య దేవస్థానంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డితో కలసి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భజనపరులను జెట్టి నరసింహ్మారెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక భజనపరులు పాల్గొన్నారు.

## లెనిన్‌కు ఘన నివాళి..

**జడ్చర్ల,జనవరి 21 ప్రభాతవార్త :** జడ్చర్ల మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయం వద్ద లెనిన్ 100వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. సత్యయ్య మాట్లాడుతూ నిజమైన ప్రజాస్వామ్యం అంటే అత్యంత చీకటి భాగంలో జీవిస్తున్న ప్రజలకు వెలుగులు నింపడం, ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారని తెలిపారు. 2018 నుంచి 2023 దాకా సిఐటియు దేశవ్యాప్త పోరాటాల ద్వారా ఈ దశలో చైతన్యంతో కూడిన కృషి చేసింది. దుర్మార్గమైన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఏడాదిపాటు దేశవ్యాప్తంగా జరిగిన పోరాటంలో ఈ మైత్రిని సాధించడం గొప్ప విశేషమని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.సత్యయ్య, నాయకులు భాగి కృష్ణయ్య, ఇర్ఫాన్ బొందయ్య, సత్యంరాజు, శ్రీనివాస్, నజీర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాధనకై ఉద్యమించిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ లెనిన్



**అమరచింత,జనవరి 21,ప్రభాతవార్త :** ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కుల సాధనకై ఉద్య మించిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ లేనినని అమరచింత మండల సిపిఎం కార్యదర్శి,జిఎస్‌గోపి,సిపిఎం జిల్లా నాయకులు, బి వెంకటేష్ అన్నారు.ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ లెనిన్ శత జయంతి సందర్భంగా బస్టాండులో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ, 1917లో రష్యా విప్లవం సాధన కోసం ప్రధాన పాత్ర పోషించి రష్యాలో విప్లవము ఆవిర్భవించడా నికి రష్యా విప్లవాని అణిచివేయడానికి పెట్టుబడిదారులు కుట్రపడ్డారని వారన్నారు.పెట్టుబడిదారు లకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గాన్ని ఏకం చూసి ఆశయ సాధనకై కార్మిక వర్గ పక్షాన కమ్యూనిస్టులు ఉద్యమాలకు సిద్దం కావాలని వారు రాఘవ,బెక్కం విష్ణు,రఘు,శ్యాం సుందర్,విజయ్,బుచ్చన్న,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై పోరాటంతో పార్టీ బలోపేతం : సిపిఐ



**అమరచింత,జనవరి 21,ప్రభాతవార్త :** స్థానిక సమస్యలపై పోరాటాల ద్వారా జిల్లాలో సిపిఐ ని బలోపేతం చేయాలని జిల్లా కార్యదర్శి కే విజయరాములు పిలుపునిచ్చారు.ఆదివారం అమరచింత మండల కేంద్రంలో అమరచింత,ఆత్మకూరు మండల కమిటీల సమావేశం మల్లేష్ లింగన్న అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమస్యలపై పోరాడాల న్నారు.ప్రజలను వారి సమస్యలపై పోరాటాలకు సిద్ధం చేయాలని,ప్రజల్లో రాజకీయ చైతన్యం నింపాలన్నారు.తద్వారా పార్టీ వైపు ఆకర్షితులను చేయాలన్నారు.మూలమల్ల,కొంకలోని పల్లిలో నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించాలన్నారు.పార్టీ సభ్యత్వాన్ని వెంటనే చేపట్టాలని, పెంచాలని కోరారు.అమరచింత మండల కార్యదర్శి అబ్రహం,ఆత్మకూరు మండల కార్యదర్శి రాబర్ట్,అమరచింత పట్టణ కార్యదర్శి భాస్కర్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష,ఉపాధ్యాక్షులు శ్యాం సుందర్,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎర్రన్న,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్,మహిళా సమాఖ్య జిల్లాకార్యదర్శి గీతమ్మ,సీఎన్ శెట్టి,భరత్,కురుమన్న,లింగన్న,మల్లేష్,అంజి పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం...

**-అమెరికన్ రెడ్‌క్రాస్ సభ్యులు సిస్కోబి**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 21 ప్రభాతవార్త:**రెడ్ క్రాస్ సోసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణాన్ని అమెరికన్ రెడ్‌క్రాస్ సభ్యులు సిస్కోబి పరిశీలించి రెడ్ క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సోసైటీ సెక్రటరి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కమిటీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు, రక్తదాన శిబిరాలు, చెంచులకు మరియు వృద్దులకు సంచార వాహన సేవలు, చెంచులకు మగువ లడ్డూల పంపిణీ, జూనియర్ మరియు యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వాలంటీర్లకు అంది స్తున్న సీపీఆర్ ట్రైనింగ్ వివరాలను అమెరికన్ రెడ్‌క్రాస్ సభ్యులు సిస్కోబి వివరించారు. అనంత రం అమెరికన్ రెడ్‌క్రాస్ సభ్యులు సిస్కోబి మాట్లాడుతూ రెడ్ క్రాస్ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కోసం సంచార వైద్య సేవలు, బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లు, జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్లకు సీపీఆర్ ట్రైనింగ్ అందించడం లాంటి సేవలు అభినందనీయమన్నారు. రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి తనవంతు సహాయసహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఇండస్ట్రీయ లిస్ట్ భాస్కర్‌రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర వ్యవసాయంతో రైతులకు రాబడి..



**బిజినేపల్లి,జనవరి 21 ప్రభాతవార్త :** సమగ్ర వ్యవసాయ విధానాల వల్ల రైతుకు ఒక దానిలో నష్టపోయిన మరోదానిలో రాబడి నచ్చి ఆర్థికంగా నిలదొక్కుకునే వీలుంటుందని వ్యవసాయ కళాశాల రావెప్ విద్యార్థులు సూచించారు. మంగనూరు గ్రామంలో ఆదివారం రైతులకు నిరంతర ఉపాధి, స్థిరమైన ఆదాయంపై అవగాహన కల్పించారు. మూడు ఎకరాలున్న రైతు సమగ్ర వ్యవసాయం ఎలా చేయాలో తెలియజెప్పారు. వ్యవసాయాన్ని అనుబంధ రంగాలతో కలిపి చేయడాన్ని సమగ్ర వ్యవసాయం అంటారు. 70,80 శాతం భూమిలో ఆహార పంటలు, మిగతాది అనుబంధ రంగాలకు ఎంచుకోవాలని చెప్పారు. 3ఎకరాలున్న సన్నకారు రైతు ఒక ఎకరంలో జొన్న, మినుము, ఎకరం లో వేరుశనగ, అర ఎకరం చొప్పున రాగి, ఆముదం, పైర్లు, గట్లపైన సుబాబుల్ తుమ్మ, గెలినేడి యా, సెస్బే నియా వంటి మేతనిచ్చే చెట్లు, రేగు, సీతాఫలం, నేరెడు పండ్ల మొక్కలు నాటాలని వివరించారు. దీనికి తోడు 3 ముర్రా గేదెలు, 5 మేకలు, 30 పెరటి కోళ్లు, కౌజు పిట్టలు పెం చడం వంటివి చేపడితే రూ. 2 2.3 లక్షల వరకు నికరాదాయం పొందవచ్చని చెప్పారు. పశువుల మేతకు పనికిరాని వృక్షాలతో కంపోస్టు చేసి వాడాలి. ఆముదం వేసిన రైతులు పట్టు పురుగులు కూడా పెంచుకోవచ్చు. కార్యక్రమంలో విద్యార్థులు నిహారిక, ప్రణయ, వైష్ణవి, నివేదిత, వైష్ణవిరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో వాసవిమాత పారాయణం..

**- హాజరైన వైశ్యగురు సేవారత్న బిరుదాంకితురాలు జూలూరి స్వరూపరాణి**

**- 102 వాసవిమాత ఆలయాలలో లోకకళ్యార్థం,శాంతికోసం పారాయణాలు**



దేవరకద్రలో పారాయణాన్ని వింటున్న భక్తులు

**దేవరకద్ర,జనవరి 21 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం పవిత్ర వాసవి మాత పారాయణం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. లోకకళ్యార్థం,శాంతికోసం దాదాపు 102 వాసవిమాత ఆలయాలలో ఈ వాసవిమాత పారాయణాలు నిర్వహిస్తున్నారు.అందులో బాగంగానే దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కూడ పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీ వాసవిమాత భక్త బృందం అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీ వాసవి పారాయణ ప్రచారకర్త,వైశ్యగురు సేవారత్న బిరుదాంకితురాలు జూలూరి స్వరూపరాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఆమె అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానంలో గోపూజ,ఉత్సవమూర్తికి ప్రత్యేక అభిషేకం,శ్రీ చక్రయంత్ర పూజ,కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. జూలూరి స్వరూపరాణి వాసవిమాత అమ్మవారి పారాయణాన్ని చదివి వినిపించారు.ఈ సందర్భంగా అమ్మవారి మూల విగ్రహంతో పాటు ఉత్సవ విగ్రహాన్ని కూడ శోభాయమానంగా అలంకరిచారు.ఈ కార్యక్రమంలో అర్చకుడు హరిశంకరశర్మతో పాటు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అలయ కమిటి,పట్టణ ఆర్యవైశ్య సంఘం,పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం,మండల ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,ఆవోపా సంఘం,కిరిణ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్టను వీక్షించేందుకు ఎల్‌సీడీల ఏర్పాటు..!!

**- భూత్పూర్ శ్రీరామలింగేశ్వరాలయంలో భారీ ఏర్పాట్లు..**



భూత్పూర్ శ్రీరామలింగేశ్వరాలయంలో అయోధ్య రాముడిని వీక్షించేందుకు ఏర్పాట్ల దృశ్యం




కాషాయ జెండాలతో భూత్పూర్ చౌరస్తా

**భూత్పూర్,జనవరి 21,ప్రభాతవార్త :** ఐదొందల వత్సరాల అనంతరం అయోధ్య శ్రీరాముడి ఆలయ పున:నిర్మాణం,బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరుగుతున్న నేపథ్యంలో అయోధ్య రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టను కనులారా వీక్షించే వీలుగా వీహెచ్‌పీ,బీజేపీ రాష్ట్ర,జిల్లా, మండల నేతలు ఎనిమిది శతాబ్దాల చరిత్ర గల్గిన స్థానిక శ్రీరామలింగేశ్వరాలయంలో ఎల్‌సీడీల నేర్పాటు చేస్తున్నారు. దాదాపుగా వెయ్యి మంది అయోధ్యలో జరిగే బాలరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం,సంబురాలను నేరుగా వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు.విగ్రహ ప్రాణ ప్రతిష్ట అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు.ఏర్పాట్ల కార్యక్రమాలను బీజేపీ రాష్ట్ర నాయకులు సుదర్శన్‌రెడ్డి,వీహెచ్‌పీ ప్రకండ చంద్రమౌళి,భజన బృందం సభ్యులు సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ కృష్ణయ్యగౌడ్ తదితర నాయకులు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

**మద్య,మాంసాలు ముట్టొద్దు :** అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో సోమవారం ప్రతి హిందువు నిష్టతో వ్యవహరించాలని,మద్య,మాంసాలకు దూరంగా ఉండాలని,సాయంత్రం ప్రతి ఇంటి ముందర ఐదు దీపాలు వెలిగించి శ్రీరాముని కృపకు పాత్రులు కావాలని బీజేపీ,వీహెచ్‌పీ నాయకులు కోరారు.

# మన్యంకొండలో కన్నులపండువలా తిరుచ్చిసేవ..

**- అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం**



మన్యంకొండలో స్వామి వారికి హారతి ఇస్తున్న పురోహితుడు

**దేవరకద్ర,జనవరి 21 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్బంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్బంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్బంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది శ్రీకాంత్,సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో ఉర్సుఉత్సవాలు ప్రారంభం..



దేవరకద్రలోని దర్గాలో ఫాతెహా ఇప్పిస్తుప్ప భక్తులు

**దేవరకద్ర,జనవరి 21 ప్రభాతవార్త:** దేవరకద్రలోని రైల్వేస్టేషన్ ఏరియాలోని హజ్రత్ శేఖ్ మొహియొద్దీన్ బాబా ఉర్సు వేడుకలు శనివారం రాత్రి అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి, ప్రతి ఏడాది సాహెబ్ ఉర్సువేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ సాహెబ్ 39వ ఉర్సు వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా సాహెబ్ దర్గాలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే గుసూలె షరీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.దీంతో దర్గా ఉర్సు వేడుకలు ప్రారంభమయ్యాయి.

**ఘనంగా ఫాతెహా వేడుకలు..** దేవరకద్రలో సాహెబ్ దర్గాపై పూలఛాదర్‌లు కప్పి ప్రత్యేక ఫాతెహా కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్గా సజ్జాదెనషీన్ దివంగత మొహ్మద్ గౌస్‌బాబా కుమారుడు మొహ్మద్ మఖ్దూమ్‌బాబా అధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. చాలామంది ఇదే విధంగా దర్గాపై పూలఛాదర్‌లు కప్పి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఫాతెహాలు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు,సాహెబ్ మురీద్‌లు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఉర్సులో భాగంగా గందోత్సవంతో పాటు సాహెబ్ సన్నిదిలో ఖత్మేఖురాన్ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దర్గా నిర్వహకుడు మొహ్మద్ మఖ్దూమ్‌బాబా తెలిపారు.

# లెనిన్ ఆశయాలను కొనసాగిస్తాం..

**సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి**



లెనిన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

**వీపనగండ్ల,జనవరి 21,ప్రభాతవార్త :** కామ్రేడ్ లెనిన్ ఆశయాలను కొనసాగిస్తూ కార్మిక వర్గ రాజ్యం ఏర్పడాలని కోరుకున్న వ్యక్తి ఆయన పేద ధనిక అనేటటువంటి రాజ్యం ఉండకూడదని అందరూ సమానంగా బతకాలని దోపిడీ వర్గానికి వ్యతిరేకంగా ఎర్రజెండా ఎత్తి పోరాటం చేసిన వ్యక్తి కామెంట్ లెనిన్ అని పిసిఎం పార్టీ మండల కార్యదర్శి బాల్రెడ్డి అన్నారు.వీపనగండ్ల మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ప్రపంచ కమ్యూనిస్టు మహా నేత కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.మండల కార్యదర్శి బాల్ రెడ్డి లెనిన్ చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడుతూ ప్రపంచంలో కార్మిక,కర్షక హక్కుల కోసం,శ్రేయస్సు కోసం అలుపెరుగని పోరాటం చేసి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు లెనిన్ సేవలు అనన్యమని అన్నారు.నేడు దేశంలో పెట్టుబడిదారి వ్యవస్థపై కమ్యూనిస్టు నాయకత్వంలో పోరాటాలు కొనసాగిస్తున్నామని అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ రాజకీయాలు దేశానికి ప్రమాదకరమని,ప్రతి ఒక్కరు సామాజిక చైతన్యం పొంది మతతత్వాన్ని,మతోన్మాద పోకడలను అడ్డుకోవాలని అన్నారు.లెనిన్ ఆశయాలను కొనసాగిస్తూ కార్మిక,కర్షక ప్రయోజనాలకు కృషి చేస్తు,స్థానిక సమస్యల పై పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి,మండలం నాయకులు సిహెచ్.వెంకటయ్య,ఆశన్న,నక్క ఈశ్వర్,వెంకట్ గౌడ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి..



**అలంపూరు జనవరి 21 ప్రభాతవార్త:**దివంగత నేత కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తిదాయక ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు రాజు అన్నారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద సిపిఎం పార్టీ మానవపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ శత వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా సిపిఎం నాయకులు లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గ నేత లెనిన్ అని అన్నారు. లెనిన్ కార్మిక వర్గ హక్కుల కోసం దోపిడి లేని సమాజం కోసం నిరంతరం పోరాటం చేశారని రష్యా దేశంలో కార్మికులను రైతులను వివిధ జాతులను ఐక్యం చేసి జార్ చక్రవర్తి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి 1917 లో విప్లవం విజయవంతం అయిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులను ఏకం చేయడంలో సోషలిస్టు దేశాలు విప్లవం సాధించడంలో లెనిన్ కృషి ఉందని దోపిడీ లేని సమాజం ఆర్థిక సామాజిక సమానత్వం రావాలంటే కార్మిక వర్గం రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. 1924 జనవరి 21న లెనిన్ కన్నుమూశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరసింహ రాజు, మాలిక్, ఆటోకార్మికులు మహబూబ్‌పాషా, ధనరాజ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కలుకుంట్లలో ఉచిత వైద్య శిబిరం



**అలంపూరు జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కలుకుంట్ల గ్రామంలో ఆదివారం డాక్టర్లు రాజేష్ హరిచందన్, శిరీష అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న వృద్దులు, మహిళలు, చిన్నారులకు, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ , ఆంజనేయ గౌడ్, గోపాల్ రెడ్డి, రఘురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో మాంసం విక్రయించరాదు

**వనపర్తి ప్రతినిధి,జనవరి 21,ప్రభాతవార్త:** సోమవారం అయోధ్య రామమందిరం రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమం ఉన్నందున పట్టణంలోని అన్నిరకాల మాంసం దుకాణాలను, మాంసం హోటళ్లను మూసివేసి సహకరించాలని మున్సిపాలిటి కమిషనర్ విక్రమసింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటన ద్వారా ఆదేశాలను జారీ చేశారు.

## మైనార్టీ బాలికలు గురుకుల కళాశాల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహానం....

**వనపర్తి టౌన్,జనవరి 21,ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా : మైనార్టీ బాలికలు గురుకుల కళాశాల ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైంది.ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి గురుకుల కళాశాల 1 6వ తేది వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎఎల్‌సీ హవీలా రాణి,ప్రిన్సిపల్.జనార్దన్ గౌడ్ తెలిపారు.ఇంటర్ ప్రథమ సంవత్సరము ప్రవేశాలకు మైనార్టీ 60 సీట్లు నాన్ మైనార్టీ 20సీట్లు దరఖాస్తు చేసుకోవచ్చు.ఎం.పి.సి,ఎల్ఐపిసీ (ఎంఎసి,ఎల్ఐపిసీ) గ్రూపులకు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.పూర్తి వివరాల కోసం మైనార్టీ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్ జనార్దన్ సంప్రదించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి



**వనపర్తి టౌన్,జనవరి 21,ప్రభాతవార్త :** వనపర్తి పట్టణం రాజానగరంకి చెందిన కాంగ్రెస్ నాయకులు రాంచరణ్ నానమమ్మ కస్తూరి బండలమ్మ నిన్న రాత్రి స్వర్గీయులు అయినారు అని తెలుసుకున్న మన మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లనరీ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి కుమారుడు ఎఐసీసీ స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి వారి ఆత్మ శాంతించాలి అని కోరుకుని.వనపర్తి పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు,వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ మరియు ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు దివాకర్ యాదవ్ మరియు రోహిత్‌చే కొంత ఆర్థిక సహాయం అందించడం జరిగింది.వీరితో పాటు రమేష్,కార్తీక్ తదితరులు వెళ్లడం జరిగింది.

## ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన ఉపతహసిల్దార్



**ఉప్పునుంతల,జనవరి21 ప్రభాతవార్త:**మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను ఆదివారం సరస్వతి పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్ఓలకు పలు సూచనలు, సలహాలు అందించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరు నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించిన ఫారం నంబర్ 6,8తో పాటు మార్పులు, చేర్పులు చేయడానికి బూత్ లెవల్ ఆఫీసర్లు ఉదయం 10 గం.లనుండి సాయంత్రం 5 గం.ల వరకు ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారని సూచించారు.

## విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి



**కొత్తకోట,జనవరి 21,ప్రభాతవార్త :** దేశంలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో 23 వ తేది మంగళవారం ఉదయం 10 గంటలకు జరుగు కాంగ్రెస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని.వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి కోరారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల అమలు పార్టీ ప్రతిష్టత పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ అధ్యక్షులు,గ్రామ పార్టీ అధ్యక్షులు బూత్ ఇంచార్జిలతోపాటు అనుబంధ సంఘాల మహిళా కాంగ్రెస్ పార్టీ సభ్యులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి,ఏఐసీసీ కార్యదర్శి,పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచందర్ రెడ్డి తో పాటు ముఖ్యులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాను.

## ప్లాస్టిక్ ను సిషేధానికి కృషి చేయాలి....

### జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,జనవరి 21,ప్రభాతవార్త :** ప్రజలు ప్లాస్టిక్ కవర్లు వాడకుండా వాటి నిషేధానికి కృషి చేయాలని జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి అన్నారు.ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించాలని కోరుతూ వనపర్తి పట్టణంలో ఆదివారం రోజు సంత ఉండడంతో హనుమాన్ టెక్డిలో ప్రేమ్ టైలర్ మన్యం ఆధ్వర్యంలో ఉచితంగా 500 పైగా గన్ని బ్యాగులను లోకనాథ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టైలర్ మన్యం, లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ. దుకాణదారులకు ఇప్పటికే కవర్లు అమ్మవద్దని,వాడవద్దని అవగాహన కల్పించిన ప్రజలు ఇంకా ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నారని 120 మైక్రాన్లకన్నా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించవద్దని,కవర్లు అమ్మితే జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు కదిరే రాములు తదితరులు పాల్గొన్నారు.



## భూపతిరెడ్డి యువసేన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..

**వెల్దండ, జనవరి 21 ప్రభాతవార్త:**మండల కేంద్రంలో సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి నివాసంలో ఆదివారం భూపతిరెడ్డి యుసేవన నూతన సంవత్సర క్యాలెండర్‌ను యువసేన అధ్యక్షులు యెన్నం నవీన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిళ్ల సంజీవ్ కుమార్‌యాదవ్‌లతో కలిసి ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ యెన్నం భూపతిరెడ్డి ఆవిష్కరించారు. యువసేన ఉపాధ్యక్షులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భూపతిరెడ్డి యువసేన ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, అన్ని వర్గాల వారికి భూపతిరెడ్డి యువసేన సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో తాటికొండ కృష్ణారెడ్డి, వేణుగోపాలాచారి, శ్రీధర్, కృష్ణ ముదిరాజ్, మీసాల అంజయ్య, లక్ష్మయ్య, రఘుగౌడ్, రమేష్‌రెడ్డి, రాంకోటి, తిరుపతయ్య, ఎర్ర శ్రీను, యువసేన ప్రధాన కార్యదర్శి బిట్టి చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి దాసరి బద్రీ, కోశాధికారి రాంపురం శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు....

**వనపర్తి టౌన్,జనవరి 21,ప్రభాతవార్త :** విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు కంట్రోల్ రూమ్ (నియంత్రణ గది) ఏర్పాటు : వనపర్తి జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ సుపరింటెండి ఇంజనీర్ కార్యాలయంలో విద్యుత్తు సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ + 917382605903 సెల్ నంబరు తో ఏర్పాటు చేయడం జరిగింది.పై అధికారుల ఆదేశానుసారము మరొక కంట్రోల్ రూమ్ విద్యుత్తు డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో 73826104830 సెల్ నంబర్‌తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.విద్యుత్తు వినియోగదారులు వారి యొక్క సమస్యల పరిష్కారం కొరకు మరియు ఎక్కడైనా విద్యుత్తు ప్రమాదాల అత్యవసర సమయాలలో విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా నివారించడానికి కంట్రోల్ రూమ్‌కు సమాచారము అందించాలి.విద్యుత్ వినియోగదారులు విద్యుత్తు కంట్రోల్ రూమ్‌కు సమస్యలను గాని విద్యుత్తులో అంతరాయాలను గాని అదేవిధంగా ఎలాంటి విద్యుత్తు ప్రమాదాలు వారి దృష్టికి వచ్చిన వెంటనే కంట్రోల్ రూమ్ కి సమాచారం ఇచ్చి త్వరగా పరిష్కారం కావడానికి సహకరించాలని వనపర్తి సూపరింటెండింగ్ ఇంజనీర్ పివి నాగేంద్ర కుమార్ మరియు వనపర్తి డివిజనల్ ఇంజనీర్ ఎం.నరేంద్ర కుమార్ తెలియజేశారు.

## అంకిత భావంతో పనిచేస్తా..

**చిన్నచింతకుంట,జనవరి 21 ప్రభాతవార్త :** నాకు ఇచ్చిన బాధ్యతను అంకిత భావంతో పనిచేస్తానని నూతనంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపికైన ఎన్.వెంకటేష్ తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపిక నియామక పత్రాన్ని స్థానిక అ ధ్యక్షులుగా ఎంపిక నియామక పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూద న్‌రెడ్డి చేతులమీదుగా అందుకున్నారు. ఈయన గతంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపికవడంపై ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అందరి సహకారంతో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈయన వెంట మండల కో ఆప్షన్ మహమూద్, నాయకులు గూడూరు శేఖర్ తదితరులు ఉన్నారు.



## ఫిజియోథెరపి ఉచిత మెడికల్ క్యాంప్

**చిన్నంబావి,జనవరి 21 ప్రభాతవార్త :** చిన్నంబావి మండల ప్రజలకు ఉచిత ఫిజియోథెరపి క్యాంపు నిర్వహించనున్నట్లు ఎమ్మెస్సార్ క్లినిక్ వైద్యుడు డా. రమేష్ తెలిపారు. చిన్నంబావి మండల కేంద్రంలో ఎమ్మెస్సార్ క్లినిక్ సెంటర్‌లో ప్రతి సోమవారం ఉచిత వైద్య శిబిరంలో మెడనొప్పి, నడుము నొప్పి, మోకాళ్ల నొప్పులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. బోన్ సెట్టింగ్ థెరపి ద్వారా అలాగే నడుముకు సంబంధించిన పట్టీల ద్వారా వైద్యం చేయబడునని పట్టీలకు చాలా తక్కువ రేటుతో మోకాళ్ల నొప్పులకు, మెడ నొప్పులకు వేయబడునని అదేవిధంగా ఉచితంగా బోన్ సెట్టింగ్ థెరపి చేయబడునని డా. రమేష్ తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.లవరకు క్యాంపు అందుబాటులో ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం 9177311443,7893661147 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ, జనవరి 21 ప్రభాతవార్త:**మండలంలోని కేస్లీతాండ గ్రామ పంచాయతీకి చెందిన దేగావత్ పీర్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ రూ.3వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు శంకర్‌నాయక్ ద్వారా అందించారు. కార్యక్రమంలో బీమ్లా, రమేష్, శ్రీను, రాజు, రవీందర్, లక్యా, రాజు, లక్ష్మణ్, భాస్కర్ తదితరులు ఉన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా మల్లురవి నియామకం పట్ల హర్షం..

### హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గయ్య

**రాజాపూర్,జనవరి 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లురవిని నియమించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గయ్య అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులను నియమించిందని, ఈ మేరకు ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు.జడ్చర్ల మాజీఎమ్మెల్యే, మాజీ ఎంపి మల్లురవి ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరిస్తారని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ఇది మంచి శుభవార్త అని తెలిపారు. కష్టపడ్డ వారికి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు.



# సీఎం గ్రామానికి వెళ్లే మార్గంలో నాసిరకంగా కల్వర్టులు నిర్మాణం..

### మసిబూసి మారేడుకాయ కప్పుతున్న సదరు కాంట్రాక్టర్.. చోద్యం చూస్తున్న ఆర్అండ్‌బి శాఖ అధికారులు..

**ఉప్పునుంతల,జనవరి 21 ప్రభాతవార్త :** అచ్చంపేట నుంచి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్వగ్రామానికి వెళ్లే డబుల్ ఇటీవల నాసిరకంగా రోడ్డు పనులు పూర్తి చేశారు. రోడ్డు మార్గంలో ఉన్న కల్వర్టు నిర్మాణ పనులలో పూర్తిగా నాణ్యత లోపించిన పనులు చేపడుతున్నారు. సదరు కాంట్రక్టర్ మసిబూసి మారెడుకాయ కప్పినట్లు ఉన్నప్పటికి, సంబంధితశాఖ అధికారులు తమ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సదరు కాంట్రాక్టర్ పనులు చేపట్టినప్పుడు ఆర్అండ్‌బి శాఖ అధికారులు పర్యవేక్షణలో పనులు చేపట్టాల్సి ఉండగా దానికి విరుద్ధంగా పనులు నడుస్తున్నాయి. డబుల్ రోడ్డు వేసే ముందు కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి చేసిన తర్వాత రోడ్డు పనులు చేపట్టాల్సి ఉండగా ఆర్అండ్‌బి శాఖ అధికారుల అలసత్వంతో సదరు కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నారు. ఇలా చేయడంతో త్వరితగతిన డబుల్ రోడ్డు దెబ్బతినే ప్రమాదం చోటు చేసుకుంది. కల్వర్టు నిర్మాణం సిసితో కంకర బెడ్‌వేసి, ప్రహరీతోడ నిర్మించాల్సి ఉంది. కానీ ఉప్పునుంతల, గట్టుకాడిపల్లి మార్గంలో ఉన్న కల్వర్టుకు ఇరువైపులా నీళ్ల పోవడానికి పైపులు వేశారు. దానిపై ప్రహరీగోడ నిర్మాణం చేపట్టారు. సిమెంట్, కంకర, ఇసుక నాణ్యత పెంచకుండా మట్టి (క్రషరు నుంచి తెచ్చిన డస్టు)ను మోతాదు శాతంలో కలిపి పనులు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఆర్అండ్‌బి శాఖ అధికారులు చొరవ తీసుకుని డబుల్ రోడ్డుపై కల్వర్టు నిర్మాణం పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించి నాసిరకం పనులు చేపడితే రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ అధికారులకు, విజిలెన్స్ శాఖ వారికి ఫిర్యాదు చేస్తామని ఆయా గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. మొదటగా సదరు కాంట్రాక్టర్ చేపడుతున్న పనుల సమయంలో స్థానిక ఆర్అండ్‌బి అధికారుల పర్యవేక్షణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



ఉప్పునుంతల, గట్టుకాడిపల్లి మార్గంలో నాసిరకంగా చేపడుతున్న కల్వర్టు నిర్మాణ పనులు



కల్వర్టు నిర్మాణ పనులకు వాడుతున్న క్రషర్ నుంచి తెచ్చిన డస్ట్

# బీసీలను విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి నష్టం..

### - ప్రభుత్వ పదవుల్లో నామినేటెడ్ పోస్టుల్లో బీసీల వాటా బీసీలకు దక్కాల్సిందే...
### - బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**కల్వకుర్తి, జనవరి 21 ప్రభాతవార్త:**స్వేచ్ఛ, సమానత్వం ఆత్మగౌరవ నినాదంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు ప్రభుత్వ పదవుల్లో నామినేటెడ్ పోస్టుల్లో మంత్రి వర్గంలో మెజార్టీ ప్రజలైన బీసీలను విస్మరించడం తగదని, ఒక వేళ విస్మరిస్తే అది కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఆ పార్టీకే నష్టం జరుగుతుందనే విషయాన్ని గ్రహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలను టీఆర్ఎస్ పార్టీ రాకీయంగా విస్మరించినందుకే బీసీలంతా టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఓట్లు వేశారని ఈ సత్యాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రహిస్తే మంచిదన్నారు. రాహుల్‌గాంధీ గారిని ఇటీవల ఢిల్లీలో కలిసిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ యొక్క నినాదమే ఏజెండాగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని వారు స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. అన్ని వర్గాలకు దామాషా పద్ధతిన ప్రాతినిత్యం దక్కుతుందని, పదే పదే చెప్పిన విషయాన్ని కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు మర్చిపోవద్దని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి తన మంత్రివర ంలో 12 మందికి అవకాశం కల్పిస్తే ఇందులో బీసీలకు కేవలం ఇద్దరికి అవకాశం కల్పించారని, అదే విధంగా రాష్ట్ర హైకోర్టులో అడ్వకేట్ జనరల్‌గా అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా, అదే విధంగా ముఖ్యమంత్రి కార్యాలయంలో, ఇతర ప్రభుత్వ శాఖల కీలక శాఖల అధికారుల పోస్టింగులో బీసీలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంచి సంప్రదాయాన్ని కొనసాగించాలని, గత కేసీఆర్ పాలన లాగానే మేము కూడా అదే విధంగా పాలన కొనసాగిస్తామంటే అది అంతిమంగా కాంగ్రెస్‌కు రాజకీయంగా నష్టం చేకూరుతుందని ఆయన ఎద్దేవా చేశారు. త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో అదే విధంగా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఒక హక్కుగా దక్కాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీలు రాజకీయంగా సంఘటితమై మరోక సామాజిక న్యాయ పోరాటానికి సిద్ధమవుతారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో బీసీ జనసైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్‌యాదవ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, మేకల రాజేందర్, నాయకులు గొడుగు భానుచందర్, దుర్గప్రసాద్, బోడ నరసింహ, సింగం విజయ్, రామ్‌సాగర్, రమేష్‌బాబు, శేఖర్,అనిల్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

# రాములోరి పండుగతో ప్రతి ఇంటి ముందు రంగుల హరివిల్లు..

### కోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**గోపాలపేట,జనవరి 21,ప్రభాత వార్త :** దేశవ్యాప్తంగా రాములోరి పండుగ ను దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుగుతున్న సందర్భంగా సోమవారం గోపాలపేట మండలంలో రాములోరి పండుగను ప్రతి ఇంట మామిడాకు తోరణాల మధ్య ఇంద్రధనస్సు రంగుల ముగ్గులతో నేడు పండుగ వాతావరణం నెలకొంటుంది.అయోధ్యలో నూతనంగా నిర్మించిన రాములవారి,ఆలయంలో పెద్ద ఎత్తున విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు కానుంది.ఈ తరుణంలో గోపాల పేట మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం వరకు నిత్య పూజలు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు హెూమం మధ్యాహ్నం తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం 6 గంటల నుంచి శ్రీ కోదండరామ స్వామి రాములవారి పల్లకి సేవ రామాలయం నుంచి చెన్నకేశవ ఆలయం వరకు హిందూ వాహిని నిర్వాహకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు హిందూ వాహిని నిర్వాహకులు తెలిపారు.మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఉన్న భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రాములు సేవకు పాత్రులు కాగలరని కోరారు.



భద్రాద్రి రాముడిని తలపించే సీతారాముల విగ్రహాల



నేడు ప్రత్యేక పూజలు జరుగునున్న శ్రీ కోదండరామ స్వామి ఆలయం

## ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



**బాలానగర్,జనవరి 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉమ్మడి తిరుమలగిరి గ్రామ పంచాయతీలో ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆదివారం ఈ మేరకు గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, ఇంటింటికి గ్రామస్తులకు అయోధ్య రాముడి అక్షింతలను అందజేసినట్లు తెలిపారు. ఎంతో అట్టహాసంగా ప్రారంభమయ్యే అయోధ్య రామమందిర వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని, భక్తులు తమ ఇండ్లలో సాయంత్రం వేళల్లో దీపాలు వెలిగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తిరుమలయ్య, కోటిలింగం, డిప్యూటి సర్పంచ్ శేఖర్, రవిందర్, శ్రీను, లక్షపతి, బస్వరాజ్, వెంకటయ్య, చెన్నయ్య, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**ఇటిక్యాల జనవరి 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన మేస్త్రీ ముష్టి మధు అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకుని ఆదివారం కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూ తిని తెలిపారు.అదేవిధంగా ఏఐసిసికార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆదేశాలమేరకు కాంగ్రెస్‌కార్యకర్తల చేతుల మీదుగా వారి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఎర్రవల్లి ఎంపిటిసి నీలి లక్ష్మిశ్రీనివాసులు,సర్పంచు మధునాయుడు, ఇటిక్యాల మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడురాజకుమార్,యువరాజ్, నారాయ ణ, సీతారాముడు, బలరాం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 24న ఉచిత కంటి వైద్య శిబిరం

**కల్వకుర్తిరూరల్, జనవరి 21 ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో ఈ నెల 24న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కల్వకుర్తిలో నిర్వహిస్తున్నట్లు క్లబ్ పీఆర్ఓ పాష తెలిపారు. కంటి చూపు మందగించిన వారికి పరీక్ష లు నిర్వహించి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు పీఆర్ ఓ పాష పేర్కొన్నారు.ఈ శిబిరానికి హజరయ్యే వారు తమ గుర్తింపు కార్డులు ఆధార్ కార్డు, రేషన్‌కార్డులను ఖచ్చితంగా వెం ట తెచ్చుకోవాలని పీఆర్ఓ పాష కోరారు. ఈ అవకాశాన్ని కల్వ కుర్తి మండల పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.



## ఎస్ఐ శ్రీనివాసులు బదిలీ

**వెల్దండ,జనవరి21ప్రభాతవార్త:**వెల్దండ ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ గద్వాల్ జిల్లా సీసీఎస్‌కు బదిలీ అయ్యారు. ఇటీవల జిల్లాలో కొంత మంది ఎస్ఐల స్థాన బదిలీల్లో భాగంగా వెల్దండ ఎస్ఐను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన స్థానంలో పోలీస్ ఉన్నతాధికారులు ఎవరిని నియమించలేదు.

## బ్రహ్మంగారి మఠాన్ని దర్శించుకున్న భజనపరులు

**వెల్దండ, జనవరి 21 ప్రభాతవార్త:**మండలంలోని చెర్కూర్ గ్రామంలో సంక్రాంతి పర్వదిన వేడుకల్లో భాగంగా ఈ నెల 15న ప్రారంభమైన ఈదమ్మ మాందాత ఉత్సవాల్లో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి బైలు నాటకం నిర్వహించిన భజన కమిటీ సభ్యులు ఏపీ రాష్ట్రంలోని వైఎస్సార్ జిల్లాలోని బ్రహ్మంగారి మఠాన్ని ఆదివారం దర్శించుకున్నారు. మఠాన్ని దర్శించుకున్న వారిలో దశరథరెడ్డి, రామచంద్రం, గొడుగు చంద్రయ్య, ఎండీ.అలీల్, అంజయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, మల్లయ్య, రాములు, లవకుశ, భిక్షపతి, కృష్ణగౌడ్, యాదయ్య, ప్రశాంత్, సత్యం, చంద్రమౌళితో పాటు తదితరులు ఉన్నారు.

# పెద్దదిన్నెలో ముగిసిన భజన పోటీలు..

### గెలుపొందిన భజన మండలి బృందాలకు బహుమతులు అందజేసిన నాయకులు

**ఇటిక్యాల, జనవరి 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు భజన పోటీలు నిర్వహించగా పోటీలలో 14 భజన మండలి బృందాలు పాల్గొన్నాయి. జడ్జిమెంట్ ప్రకారం ఇందులో గెలుపొందిన వారికి ముందుకొచ్చి బహుమతులను అందించేందుకు ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం భజన పోటీలు ముగిసిన అనంతరం అనంతపురం జిల్లా గుర్రపాడు భజన మండలి మొదటి బహుమతి గెలుపొందగా దాత ఎర్రవల్లి ఎంపిటిసి నీలి లక్ష్మి శ్రీనివాసులు 20 వేల రూపాయలను భజన మండలి బృందానికి ఆయన చేతుల మీదుగా బహుమతిని అందజేశారు అలాగే రెండు, మూడు బహుమతులకు సమానం కావడంతో ఉయ్యాలవాడ శంకారాపురం, భజన మండలి బృందాలకు దాతలు సాతర్ల సర్పంచు జయ చంద్రారెడ్డి పెద్దదిన్నె వెంకటేశ్వర్ రెడ్డి నాల్గవ బహుమతి పర్దేపురం మల్లికార్జున భజన మండలి 12 వేలు దాత తిరుమల్ రెడ్డి, ఐదవ బహుమతి శ్రీ మారుతి భజన బృందం 10 వేలు దాత రామ్ దేవ్ రెడ్డి, అలాగే 6.7 బహుమతులకు సమానంగా రావడంతో నక్కలపల్లి తుమ్మిళ్లగ్రామాల భజన మండలి బృందాలకు 8వేలు , 6 వేలు చొప్పున దాతలు లక్ష్మీనారాయణ రెడ్డి , చంద్రశేఖర్ , తొమ్మిదవ బహుమతి శెనగపల్లి గ్రామ భజన మండలి బృందం గెలుపొందగా దాత రాజ్ కుమార్ 2 వేలు పదవ బహుమతి జులకల్ గ్రామ భజన మండలి బృందం గెలుపొందగా యువరాజు ఒక వెయ్యి రూపాయలు బహుమతులను వారి చేతుల మీదుగా గెలుపొందిన భజన మండలి బృందాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమిరెడ్డి, మెఇడకిల్ మద్దిలేటి రాజకుమార్ యువరాజు, బజారన్న, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దదిన్నె గ్రామంలో భజన పోటీలో గెలుపొందిన మొదటి బహుమతి 20 వేలు రూపాయలను అందజేస్తున్న దాత ఎంపిటిసి నీలి లక్ష్మి శ్రీనివాసులు

# అంతా రామమయం..

### గ్రామ గ్రామాన కాషాయమయం..రాములోరి సంబరాలకు సమాయత్తం

**చిన్నచింతకుంట,జనవరి 21 ప్రభాతవార్త :** నేడు అయోధ్యలో జరిగే శ్రీ బాలరాముని ప్రాణప్రతిష్ట మహోత్సవానికి పల్లెలు అంతా రామమయం నామస్మరణతో మునిగి తేలుతున్నాయి. గత పదిరోజులుగా రామ భక్తులు గ్రామ గ్రామాన రాములోరి పూజిత అక్షింతలను గడప గడపకు అందించి శ్రీ బాలరాముని ప్రాణప్రతిష్ట మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని రామభక్తులు సూచిస్తున్నారు. నేడు జరగబోయే శ్రీ బాలరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి ఇప్పటినుంచే గ్రామాలు కాషాయమయంగా మారాయి. ప్రతి ఇంటిపై కాషాయ జెండా, ప్రధాన వీధులలో కాషాయపు తోరణాలతో ప్రాంత ప్రతిష్ట మహోత్సవ సంబరాలకు రామభక్తులు సర్వం సిద్ధం చేశారు. గ్రామాలలో ప్రధాన ఆలయాలను స్వచ్ఛత చేపట్టారు. నేటి కార్యక్రమానికి మండల కేంద్రంలో భక్తులకు అన్నదానము, అయోధ్య శ్రీ బాలరాముని ప్రాణప్రతిష్ట మహోత్సవాన్ని లైవ్‌లో చూసేందుకు డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో రామభక్తులు శ్రీ సీతారాముల చిత్రపటాన్ని భక్తులకు అందజేశారు. నాలుగు, ఐదు, ఆరు వార్డులలో ప్రతి ఇంటికి శ్రీ సీతారాముల చిత్రపటాన్ని అందజేశారు. నేడు జరగబోయే శ్రీ బాలరాముని ప్రాణప్రతిష్ట మహోత్సవానికి ప్రతి ఇంటినుంచి భక్తులు తరలిరావాలని రామభక్తులు కోరుతున్నారు.



రాముడి అక్షింతలు పూజలు చేసి ఇంటింటికి పంపిణీ చేస్తున్న దృశ్యం



రాముడి అక్షింతలు పూజలు చేసి ఇంటింటికి పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఆత్మీయ సమ్మేళనాన్ని గుర్తుండిపోయేలా చేద్దాం..




**బిజినేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త :** పాలెం విద్యా సంస్థల వజ్రోత్సవ ఆత్మీయ సమ్మేళనాన్ని గుర్తుండిపోయేలా విజయవంతం చేసేందుకు ప్రతి పూర్వ విద్యార్థి కృషి చేయాలని పూర్వ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి మోహన్‌బాబు సభ్యులు బాలకిష్టయ్య కోరారు. జనవరి 28న నిర్వహించ తలపెట్టిన వజ్రోత్సవాల 15వ సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సమావేశంలో వజ్రోత్సవాల సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు నిధులను చెక్కుల రూపంలో అందించారు. పాలెం విద్యా సంస్థలో చదివిన ప్రతివిద్యార్థి ఈ సమావేశానికి హాజరై తాము ఇంత స్థానానికి ఎదగడానికి కారణమైన తోటపల్లి సుబ్బయ్య జ్ఞాపకాలను నెమరేసుకుందామని వివరించారు. వజ్రోత్సవాలకు ముఖ్య అతిథిగా పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, యుజిసి సెక్రెటరీ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్లను ముఖ్య అతిథులుగా ఆహ్వానించనున్నట్లు వివరించారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని భావించిన సుబ్బయ్య విద్యా సంస్థలను స్థాపించారని, ఆయన నాటిన విద్యా వృక్షం 60 ఏళ్లపూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ సంబరాల్లో ప్రతి విద్యార్థి పాల్గొనాలని కోరారు. స్వచ్ఛందంగా వచ్చి బాధ్యతలలో పాలు పంచుకోవాలని కోరారు. పాలెం విద్యా సంస్థల్లో చదివిన వారెందరో దేశ విదేశాలతో పాటు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. నాడు పాలెం అంటే బడి గుడి అని ఎంతోమంది చెప్పేవారని గుర్తు చేశారు. వజ్రోత్సవ వేడుకలకు సంబంధించి నిర్వహణ, నిధుల సేకరణ తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ లావణ్య నాగరాజ్, జాయింట్ ట్రెజరర్ లక్ష్మీకాంతం, డా.మల్లికార్జున్, కాశిరెడ్డి, గోపాల్‌రెడ్డి, గాడి సురెందర్, పిఈటి రామయ్య, గోపాలస్వామి, న్యాయవాది ప్రవీణ్, జగన్‌మోహన్, శివకుమార్, చంద్రశేఖర్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రితుంగ హోటల్‌ను ప్రారంభించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

**రాజాపూర్, జనవరి 21 ప్రభాతవార్త :** నేటి ఆధునిక సమాజంలో ఆరోగ్యకరమైన ఆహా రం కోసం భోజన ప్రియులు హోటల్ క్రితుంగకు రావాల్సిందేనని జడ్చర్ల ఎమ్మెల్యే జ నుంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివా రం ఈ మేరకు జడ్చర్ల నియోజకవర్గంలోని రంగారెడ్డిగూడ గ్రామ జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన జగవి క్రితుంగా రెస్టారెంట్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూద న్‌రెడ్డి, సిడబ్ల్యుసి సభ్యులు వంశీచంద్‌రెడ్డిల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ భోజన ప్రియులకు నచ్చే విధంగా ఆంధ్ర, రాయలసీమ రుచులు ఈ రెస్టారెంట్‌లో ప్రత్యేకమని నూతన హంగులతో మన ప్రాంతంలో హోటల్ ఏర్పాటు కావడం అభినందనీయమని, హోటల్ యజమాని తాడి నరెంద్రకు మార్ రెడ్డిని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అభినందించారు. ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా 21 బ్రాంచీలు కలిగి న ఈ జగవి క్రితుంగా రెస్టారెంట్ భోజన ప్రియుల నుంచి మంచి ఆదరణ పొందుతుందన్నారు. రెస్టారెంట్ ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యేలకు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తల కు జగవి క్రితుంగా రెస్టారెంట్ యజమాని తాడి నరెందర్‌రెడ్డి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## అయోధ్య ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీ శివ సీతారామాంజనేయస్వామి ఆలయం శుభ్రం

**మాజీ ఎంపిపి నర్సింలు**

**రాజాపూర్, జనవరి 21 ప్రభాతవార్త :** అయోధ్య శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ట సందర్భాన్ని పురస్కరించుకుని రాజాపూర్ మండల కేంద్రంలోని శ్రీ శివ సీతా రామాంజనేయ స్వామి ఆలయాన్ని శుభ్రం చేసినట్లు మాజీ ఎంపిపి అన్మగళ్ల నర్సింలు పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల నాయకులు శ్యాం సుందర్‌రెడ్డి, ఆలయ ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి అచ్చయ్య తదితరులతో కలిసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.



## బంగారు మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**రాజాపూర్, జనవరి 21 ప్రభాతవార్త :** ఎంతో చరిత్ర కలిగిన రాజాపూర్ మండల సమీపంలోని బంగారు మైసమ్మ దేవాలయంలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పూజలో పాల్గొన్నారు. ఆదివారం ఈ మేరకు రాజాపూర్ గ్రామ ఉపసర్పంచ్ అల్లె శ్రీనివాస్ కుమారుడు అల్లె ఇషన్ మొదటి జన్మదిన వేడుకల సందర్భంగా ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారి చిరంజీవిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు బచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ అల్లె శ్రీనివాస్, మాజీ ఎంపిపి నర్సింలు, వట్టెం సత్తయ్య, అచ్చయ్య, అల్లె తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు అల్తాబేగ్, దేవేందర్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.



## స్థానిక సమస్యలపై పోరాటంతో పార్టీ బలోపేతం : సిపిఐ

**అమరచింత, జనవరి 21, ప్రభాతవార్త :** స్థానిక సమస్యలపై పోరాటాల ద్వారా జిల్లా లో సిపిఐ ని బలోపేతం చేయాలని జిల్లా కార్యదర్శి కే విజయరాములు పిలుపునిచ్చా రు. ఆదివారం అమరచింత మండల కేంద్రం లో అమరచింత, ఆత్మకూరు మండల కమిటీ ల సమావేశం మల్లేష్ లింగన్న అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని మా ట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమస్యలపై పోరాడాల న్నారు. ప్ర జలను వారి సమస్యలపై పోరాటాలకు సిద్ధం చేయాలని, ప్రజల్లో రాజకీయ చైతన్యం నింపాలన్నా రు. తద్వారా పార్టీ వైపు ఆకర్షితులను చేయాలన్నారు. మూలమల్ల, కొంకలోని పల్లిలో నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించాలన్నారు. పార్టీ సభ్యత్వాన్ని వెంటనే చేపట్టాలని, పెంచాలని కోరారు. అమరచింత మండల కార్యదర్శి అబ్రహం, ఆత్మకూరు మండల కార్యదర్శి రాబ ర్ట్, అమరచింత పట్టణ కార్యదర్శి భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, ఉపాధ్యాక్షులు శ్యాం సుందర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎర్రన్న, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, మహిళా సమాఖ్య జిల్లాకార్యదర్శి గీతమ్మ, సీఎన్ శెట్టి, భరత్, కురుమన్న, లింగన్న, మల్లేష్, అంజి పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం...

**-అమెరికన్ రెడ్‌క్రాస్ సభ్యులు సిస్కోబి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 21 ప్రభాతవార్త:** రెడ్ క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణాన్ని అమెరికన్ రెడ్‌క్రాస్ సభ్యులు సి స్కోబి పరిశీలించి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వ ర్యంలో అందిస్తున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కమిటీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వ రకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అందిస్తున్న సే వలు, రక్తదాన శిబిరాలు, చెంచులకు మరి యు వృద్దులకు సంచార వాహన సేవలు, చెంచులకు మగువ లడ్డూల పంపిణీ, జూనియర్ మరియు యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వాలంటీర్లకు అంది స్తున్న సీపీఆర్ ట్రైనింగ్ వివరాలను అమెరికన్ రెడ్‌క్రాస్ సభ్యులు సిస్కోబి వివరించారు. అనంత రం అమెరికన్ రెడ్‌క్రాస్ సభ్యులు సిస్కోబి మాట్లాడుతూ రెడ్ క్రాస్ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కోసం సంచార వైద్య సేవలు, బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లు, జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్లకు సీపీ ఆర్ ట్రైనింగ్ అందించడం లాంటి సేవలు అభినందనీయమన్నారు. రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి తనవంతు సహాయసహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఇండస్ట్రీయ లిస్ట్ భాస్కర్‌రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర వ్యవసాయంతో రైతులకు రాబడి..

**బిజినేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త :** సమగ్ర వ్యవసాయ విధానాల వల్ల రైతుకు ఒక దానిలో నష్టపోయిన మరోదానిలో రాబడి నచ్చి ఆర్థికంగా నిలదొక్కుకునే వీలుంటుందని వ్యవ సాయ కళాశాల రావెప్ విద్యార్థులు సూచిం చారు. మంగనూరు గ్రామంలో ఆదివారం రైతులకు నిరంతర ఉపాధి, స్థిరమైన ఆదా యంపై అవగాహన కల్పించారు. మూడు ఎకరాలున్న రైతు సమగ్ర వ్యవసాయం ఎలా చేయాలో తెలియజెప్పారు. వ్యవసాయాన్ని అనుబంధ రంగాలతో కలిపి చేయడాన్ని సమగ్ర వ్యవసాయం అంటారు.

# చలికాలం జరభద్రం..!

### వెచ్చదనం పెంచే దుస్తులను వాడాలి... శ్వాసకోస వ్యాధులు ప్రబలే అవకాశం ...



**వనపర్తి ప్రతినిధి, జనవరి 21, ప్రభాతవార్త :** రోజు రోజుకి చలి తీవ్రత పెరుగుతున్నది. పగటి పూట సాధారణ ఉష్ణోగ్రతలు పడిపోతుడంతో రాత్రి అత్యంత కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అయితే చలి నుంచి రక్షణ పొందేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎలాంటి పండ్లు తినాలి, ఏ సమయంలోఏ ఆహారం తీసుకోవాలి అనే అంశాలను వివరిస్తున్నారు. అలాగే చర్మ రక్షణ కోసం సన్ స్క్రీన్ లోషన్లతో పాటు ఇంట్లోనే పాటించగలిగే చిన్న చిన్న చిట్కాలను చెబుతూన్నరు. ప్రధానంగా చిన్నారులు, గర్భిణీలు, వృద్దులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ఎవరు భయాందోళనకు గురి కాకుండా వెంటనే వైద్యలను సంప్రదించాలని అంటున్నారు. చలి పెరిగినప్పుడు గాలిలో వైరస్ వ్యాప్తి అధికంగా ఉంటుందని, రోగ నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారు త్వరగా వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని, వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిల్లలు, వృద్దులు, గర్భిణీలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

**నిర్లక్ష్యం వద్దు...**

అస్తమా, నిమోనియా , గుండె వ్యాధులతో భాధపడేవారు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగిన చల్లటి ఆహారం తీసుకున్నా ఏసీ గదుల్లో ఉన్న అస్తమా సమస్య పెరుగుతుంది. నిర్లక్ష్యం చేస్తే ఇన్‌ఫెక్షన్ అయ్యే ప్రమాదముంది. వైద్యం ఆలస్యమైతే ఊపిరితిత్తుల్లోకి నీరు చేరుతుంది. దీంతో ఊపిరితిత్తుల పొరలు ఉబ్బిపోయి శ్వాస కోస కష్టంగా మారుతుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

**చలికాలం... వెచ్చని నేస్తాలు..**

చలి తీవ్రత పెరుగుతున్నది. సాయంత్రం నుండి చల్లటి గాలి వీస్తున్నది . ఈ క్రమంలో చలిని తట్టుకునేందుకు ప్రజలు స్వెటర్లు ధరిస్తున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా దుకాణాలు వెలిశాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ప్రాంతాల నుంచి తెచ్చిన స్వెటర్లు, దుప్పట్లు నాణ్యతతో పాటు ధర తక్కువగా ఉండడంతో ప్రజలు కొనుగోలు చేస్తున్నారు.

**చర్మ రక్షణకు...**

.. ప్రతి రోజు బయటకు వెళ్లేవారు ఎక్కువ శాతం శరీరాన్ని కప్పి ఉంచే వస్త్రాలు ధరించాలి...
... అధిక సమయం ఏసీల్లో గడపకపోవడం మంచిది.
... ఎండకు వెళ్లానుకుంటే సబ్ స్క్రీన్ లోషన్ ధరించాలి.
... స్నానానికి సాధారణ సబ్బు స్థానంలో గ్లిజరిన్ ఆధారిత సబ్బులను ఉపయోగించాలి లేదా ఖర్చు తగ్గించుకోవాలకునే వారు ఇంట్లోనే అందుబాటులోఉండే శెనగపిండితో స్నానం చేయాలి.
... థైరాయిడ్ తరహా సమస్యలు ఉన్నవారు పై జాగ్రత్తలతో పాటు ఇంట్లో సాక్స్‌లు ధరించడం మేలు.

**ఆహారంలో మార్పులు అవసరం...**

చలికాలంలో సమతుల ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా జామ, దానిమ్మ బొప్పాయి, సంత్ర, అరటిపండ్లు ఎంతో మేలు చేస్తాయి. విటమిన్ సీ పండ్లు జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి కాపాడుతాయి.
...చలికాలంలో సహజంగా రోగ నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది జలుబు, దగ్గు వంటివి త్వరగా వస్తాయి ఆహారం అరుగుదల తక్కువగా ఉంటుంది. వీటిని దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు తీసుకోవాలి.
... మనిషి శరీరానికి యాంటీ యాసిడ్స్ ఎంతో అవసరం , గుడ్లు, చేపల్లో ఇవి అధికంగా లభిస్తాయి.
... జింక్ ఉండే బాదం వంటి ఆహారాన్ని అధికంగా తీసుకోవాలి. రోగకారక క్రిములతోపోరాడే పెరుగును తీసుకోవడం ఉత్తమం.
... ఎప్పటికప్పుడు వండిన వంటలనే తినాలి. సాధ్యమైనంత వరకు బయట ఆహారానికి దూరంగా ఉండాలి.
... మార్కెట్‌లో లభిస్తున్న నల్లద్రాక్ష చర్మం సంరక్షణకు దోహదం చేస్తున్నది. వీటిలో విటమిన్ ఏ, బి1, బి2 ఉంటాయి. పిల్లల్లో కడుపునొప్పికి నివారణిగా పని చేస్తాయి.

జాగ్రత్తలు పాటించండి .....
... పొగమంచు బారిన పడకుండా మాస్కులు ధరించాలి
... దగ్గ, జలుబు, ఫ్లూ , జ్వరం ఉంటే ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకోవాలి, అవసరమైతే వైద్యుడిని సంప్రదించాలి.
... మధుమేహం, గుండె జబ్బులు ఉన్నవారు శరీరంపై గీతలు పడకుడా జాగ్రత్తపడాలి.
... శరీరం పొడిబారకుండా, తడిగా ఉండేలా చూసుకోవాలి.
...గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. బాగా వేడిగా ఉన్న నీళ్లు వాడకూడదు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....**

**సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి, వనపర్తి జిల్లా**



శీతాకాలంలో జలుబు, చర్మ వ్యాధులు, శ్వాసకోస, నిమోనియా లాంటి ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు అధికంగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. సాధారణ జలుబును నిర్లక్ష్యం వహిస్తే ఊపిరితిత్తులకు సంబంధించిన నిమోనియా సమస్యకు దారి తీసే ప్రమాదం ఉంది. జలుబు, లక్షణాలు కనిపిస్తే వైద్యుని సంప్రదించాలి. చిన్న పిల్లలకు జలుబు చేస్తే ఎక్కువ రోజులు నిర్లక్ష్యం చేయెద్దు. అస్తమా ఉన్నవారు చలిలో బయటకు వెళ్లకుండా చూడాలి. చిన్నపిల్లలు, గర్భిణులు, వృద్దులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పదార్థాలు తీసుకోవడం పూర్తిగా మానేయాలి. ఇంట్లో దోమలు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. ఉదయం వేళ్లలో వాకింగ్‌కు వెళ్లేవారు చర్మాన్ని కప్పి ఉండే దుస్తులతో బయటకు వెళ్లాలి. లో దుస్తులను ఉతకకుండా ధరిస్తే గజ్జి, తామర లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

# భారతీయ తపాల స్టాంపుల్లో.. రామాయణం..

**- శ్రీరాముడి గాథను తెలిపే తపాల స్టాంపులు విడుదల చేసిన భారతీయ తపాలశాఖ**
**- రామమందిరానికి ముందు అరుదైన అద్భుత స్టాంపుల సేకరణ**
**- వాటిని సేకరించిన తెలుగు ఉపాధ్యాయుడు కమలేకర్ శ్యాంప్రసాద్‌రావు**



రామాయణ్ పేరుతో 11 తపాల స్టాంపుల మినియేచర్ షీట్




**దేవరకద్ర, జనవరి 21 ప్రభాతవార్త:** భారతీయ తపాలబిళ్ళల్లో ..రామాయణం కళ ఉట్టిపడుతుంది. ఆ చరిత్ర అందులో పదిలంగా కనిపిస్తుంది. శ్రీరాముడి గాథను తెలిపే తపాల స్టాంపులను ఇదివరకే భారతీయ తపాలశాఖ సందర్భానికి అనుగుణంగా విడుదల చేసింది. ఆ విదంగా తపాల శాఖ విడుదల చేసిన అట్టి తపాల స్టాంపులను ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు సేకరించారు. ఆయనే తెలుగు ఉపాధ్యాయుడు కమలేకర్ శ్యాంప్రసాద్‌రావు. స్టాంపులు, నాణాల సేకరణలో ఆయన దిట్ట. ఈ విషయంలో ఆయనకు ఆయనే సాటి. దేవరకద్ర మండలం కౌకుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కమలేకర్ శ్యాంప్రసాద్‌రావు వాటిని సేకరించారు. తపాల స్టాంపులను గత కొన్నేళ్లుగా ఆయన సేకరిస్తున్నారు. అందులో భాగంగానే రాయాయణానికి సంబందించిన అరుదైన తపాల స్టాంపులను కూడ ఆయన సేకరించారు. రామమందిర ప్రారంభానికి ముందు దేశవ్యాప్తంగా ఎంతగానో ఎదురుచూస్తున్న తరుణంలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఈ విదంగా రామాయణ సా ్టంపులను సేరించడంతో ఆయనను సాటి ఉపాధ్యాయులు, పలువురు ఎంతగానో అభినందిస్తున్నారు. అయన సేకరిరించిన స్టాంపుల్లో రామాయణం ఘట్టాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయోధ్యలో శ్రీరామ జన్మభూమిలో నిర్మితమైన భవ్యమందిరంలో ఈ నెల బలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన అంగరంగ వైభవంగా జరుగనుంది. మన భారతీయ సంస్కృతికి మూలకందకం రామాయణం. సత్య ధర్మాలను తన జీవితం ద్వారా ఆచరించి చూపిన మహనీయుడు శ్రీరాముడి గాథని తెలిపే తపాల స్టాంపులను వివిధ సందర్భాలలో భారతీయ తపాలశాఖ పలు తపాల స్టాంపుల విడుదల చేసింది. వాటిని శ్యాంప్రసాద్‌రావు సేకరించారు.

**శ్యాంప్రసాద్‌రావు సేకరించిన రాయాయణం స్టాంపులు..**

భారతీయ తపాలశాఖ 1970 అక్టోబరు 14న మహర్షి వాల్మికి జయంతి సందర్భంగా మహర్షి వాల్మికి సీతారామ లక్ష్మణులతో కూడిన తపాల స్టాంపును విడుదల చేసింది. అలాగే 1975 మే 24న విడుదలైన తపాల స్టాంపులో గోస్వామి తులసీదాస్ రాసిని రామచరిత్‌మానస్ కావ్యంలోని పంక్తులను ప్రచురించారు. 2009 జులై 27న విడుదలైన రామరావణ యుద్ధం చిత్రం జయదేవుని గీత గోవిందం లోని శ్లోకంతో కూడిన తపాల స్టాంపును విడుదల చేశారు. 2017 సెప్టెంబరు 22న రామాయణ్ పేరుతో 11 తపాల స్టాంపును మినియేచర్ షీట్‌ను తపాలశాఖ విడుదల చేసింది. ఇందులో రామాయణానికి సంబందించిన ముఖ్యఘట్టాల చిత్రాలతో కూడిన అద్భుతమైన తపాల స్టాంపులు ఉన్నాయి. 2017 సెప్టెంబరు 22న రామాయణం తపాల స్టాంపును ప్రధాని నరేంద్ర మోది విడుదల చేశారు.

-శ్రీరాముని ఆదర్శాలు మాలిన్యాలను తొలగిస్తాయి..

-కమలేకర్ శ్యాంప్రసాద్‌రావు, తెలుగు ఉపాధ్యాయుడు ఉన్నత పాఠశాల కౌకుంట్ల, దేవరకద్ర మం డలం



శ్రీ రాముని ఆదర్శాలు మనిసిలోని మనో మాలిన్యాలను తొలగించగానికి ఎంతగానో దోహదపడుతాయి. ప్రేరణను కలిగాస్తాయి. అలాగే రామాయణం చి త్రాలతో కూడిన తపాల స్టాంపులు సైతం స్ఫూరినిస్తాయి. ఒక మనిషి మనిషిగా ఎలా మారుతాడో తెలిపేదే రామాయణం. అలాంటి తపాల బిళ్ళలను సేకరించడం ఎంతగానో ఆనందంగా ఉంది. తపాల స్టాంపులను, నాణాలను సేకరించి విధ్యార్థులకు పాఠ్యాంశ బోదనలో ఉపయోగించడం చాల సంతోషంగా ఉంది.

# ఓటరు జాబితాలో తప్పులు లేకుండా బిఎల్‌ఓలు పకడ్బందీగా చేపట్టాలి..

### 4 ప్రత్యేక ఓటరు నమోదు బూతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, జనవరి 21 ప్రభాతవార్త :** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో బిఎల్‌ఓలు ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ఆదేశించారు. ఆదివారం ఆయన జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని 10వ పటాలం జిల్లా పరిషత్ పాఠశాలలో అలాగే ఇటిక్యాల మండల కేంద్రం, పెద్దదిన్నె గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో బిఎల్‌ఓల వద్ద ఓటరు జాబితా, అవసరం మేర ఫారం 6,7,8 అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య ఎంత, కొత్తగా ఓటరు నమోదుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, పేరు మార్పు చేర్పులపై మార్పులు కోరుతూ ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా అనే వివరాలు బిఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో చనిపోయిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు, చిరునామా మారిన ఓటర్లు, చనిపోయిన ఓటర్లపై దృష్టి పెట్టాలని, ఓటరు జాబితాలో ఉన్న పేర్లను జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. వలస వెళ్లిన ఓటర్లు, ఇతర ఓటర్ల విషయంలో పూర్తి జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని, ఓటరు జాబితాలో తొలగింపులపై దృష్టిపెట్టి పూర్తి చేయాలని అన్నారు. ఇటిక్యాల మండలంలో 2 రోజులపాటు జరిగిన ఓటరు ప్రత్యేక నమోదు కార్యక్రమంలో కొత్త ఓటరు నమోదు కొరకు 141 తొలగింపు కొరకు 59, మార్పులు, చేర్పుల కొరకు 84 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ నరెందర్ తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్‌లు బి. నరెందర్, నందిని, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్‌ఐలు ఆయా గ్రామాల బిఎల్‌ఓలు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.



ఓటరు నమోదుపై దరఖాస్తులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్



బిఎల్‌ఓలతో మాట్లాడుతున్న కలెక్టర్ బిఎం సంతోష్

# నాగర్‌కర్నూల్ ఎంపి టికెట్ కోసం మారేడు ఈశ్వర్ ప్రయత్నం..

**కొల్లాపూర్, జనవరి 21 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి బిఆర్‌ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు యువ న్యాయవాది అయిన మారెడు ఈశ్వర్ పలువురు టిఆర్‌ఎస్ పెద్దలను కలిశారు. ఓయూ వేదికగా స్టూడెంట్ ఆర్గనైజేషన్‌లో వివిధ పదవులకు రాజీనామా చేసి తన పిజి సెమిస్టర్ పరీక్షను సైతం బహిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమానికి మద్దతు తెలుపుతూ ఆనాడు ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్నో అవరోధాలను, ప్రతిఘటనలను, లాఠీఛార్జీలను, అరెస్టులను అధిగమించి కీలక పాత్ర పోషించానని, ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఓయు జెఎసి ఆధ్వర్యంలో తెలంగాణ పిలుపు భారాసా గెలుపు అనే నినాదంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు మద్దతు తెలుపుతూ ప్రెస్‌మీట్‌లు నిర్వహించి వారికి సంపూర్ణమైన మద్దతు తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని ఆయన అన్నారు. దళిత జాతికి చెందిన తనను నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని రాష్ట్ర బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు హరీష్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, రాష్ట్ర మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎంపి వినోద్‌కుమార్, మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డిలను అధిష్టాన పెద్దలను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని దీనికి అందరు సానుకూలంగా స్పందించారని తెలంగాణ ఉద్యమకారుడు మారేడు ఈశ్వర్ తెలియజేశారు.



ఎంపి వినోద్‌కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం



మాజీ మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం